# జనవాహిని

ఎడిటర్: పెద్ది సౌమ్య  పబ్లిషర్ : తెలంగాణ  బుధవారం 10-7-2024  సంపుటి :1  సంచిక :12  పేజీలు : 8  వెల : 5-00


## 48వ వార్డులో అభివృద్ధి పనులు పట్ల గ్రామస్తులతో కలిసి పర్యటన చేసిన గంకల కవిత అప్పారావు




## తెలంగాణ ప్రజలతో
# గ్యాప్ ఏర్పడింది

- ఎన్నికల్లో అదే కొంప ముంచింది
-మంత్రి కెటిఆర్ వ్యాఖ్య






# ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి సహకరించండి...

జాతీయ రహదారుల నిర్మాణానికి పూర్తి సహకారం

ఆటంకాలు ఉంటే తొలగించి సహకరిస్తాం

హైదరాబాద్, మన్నెగూడ రహదారి పనులను ప్రారంభించాలి

ఎన్‌హెచ్ఏఐ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జూలై9 **జనవాహిని**
తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి తమ పూర్తి సహకారం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రహదారుల నిర్మాణానికి ఏవైనా ఆటంకాలు ఉంటే వాటిని తొలగిస్తామని స్పష్టం చేశారు. భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏ) ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఆయన నివాసంలో మంగళవారం సమావేశమయ్యారు. సమావేశంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎన్ హెచ్ఏఐ ప్రాజెక్ట్స్ మెంబర్ అనిల్ చౌదరి, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రటరీ దాసరి హరిచందన, సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఎన్.హెచ్.ఏ.ఐ చేపడుతున్న రహదారుల నిర్మాణంలో భూ సేకరణతో పాటు తలెత్తున్న పలు ఇబ్బందులను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. స్పందించిన ముఖ్యమంత్రి ఆయా సమస్యల పరిష్కారానికి బుధవారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. రహదారులు నిర్మాణం జరిగే జిల్లాల కలెక్టర్లు, అటవీ శాఖ అధికారులు భేటీలో పాల్గొంటారని, ఆయా సమస్యలపై చర్చించి అక్కడే సమస్యలను పరిష్కరించుకుందామని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్, మన్నెగూడ రహదారి పనులను వెంటనే ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ఎన్‌హెచ్ఏఐ

- మిగతా 2లో పేజిలో



# రాజ్యాంగ ప్రతిని చూపడం కాదు..

- దానిని ఆచరించి గౌరవించాల్సిన బాధ్యత మీదే
- ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ..రాజ్యాంగానికి అపహాస్యం
- తెలంగాణలో ఫిరాయింపులపై సుప్రీం తలుపు తడతాం
- రాహుల్ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్

న్యూఢిల్లీ,జూలై9 **జనవాహిని**
రాజ్యాంగ ప్రతిని పట్టుకుని మాట్లాడుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్.. రాజ్యాంగ వ్యతిరేక పార్టీ ఫిరాయింపులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బిఆర్ఎస్ ప్రశ్నించింది. తెలంగాణలో నిర్లజ్జగా పార్టీ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నా..రాజ్యాంగ చట్టాలు గుర్తుకు రావడం లేదా అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు ప్రశ్నించారు. మాజీమంత్రి హరీష్‌రావు, రాజ్యసభ సభ్యులు కెఆర్ ఉరేవ్ రెడ్డిలతో కలసి ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు.

- మిగతా 2లో పేజిలో


## రూ.5.4లక్షల కోట్లతో
# రుణ ప్రణాళిక

బ్యాంకర్ల కమిటీ భేటీలో నిర్ణయం




# భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా తీర్చిదిద్దుతా

- పదేళ్లలో 40 వేల కి.మీ. రైల్వే లైన్లను ఎలక్ట్రిఫికేషన్ చేశాం
- పదేళ్లలో జరిగిన అభివృద్ధి కేవలం ట్రైలర్ మాత్రమే
- ఆత్మవిశ్వాసంతో దేశం ముందుకు నడుస్తోంది
- మాస్కోలో ఎన్నారైల సదస్సులో ప్రధాని మోడీ




# సొంత జిల్లాలో సిఎం రేవంత్ పర్యటన

- వివిధ అభివృద్ధి పనుకుల పలు శంకుస్థాపనలు
- కలెక్టరేట్‌లో మొక్కనాటిన సిఎం




## 2026 నాటికి భోగాపురం
# ఎయిర్‌పోర్టు పూర్తి

ఎయిర్‌పోర్టు పనులను పరిశీలించిన రామ్మోహన్ నాయుడు

అమరావతి,జూలై9 **జనవాహిని**
భోగాపురం విమానాశ్రయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు. మంగళవారం ఎయిర్ పోర్టు ప్రాంతాన్ని మంత్రి పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. కేంద్రం

- మిగతా 2లో పేజిలో



## సిఎం రేవంత్‌తో
# క్రికెటర్ సిరాజ్ భేటీ

టీమిండియా జెర్సీ బహుకరణ




హైదరాబాద్,జూలై9 **జనవాహిని** టీ20 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత భారత క్రికెటర్లకు వారి వారి సొంత నగరాల్లో ఘనం గా స్వాగతం లభిస్తుంది. తాజాగా టీమిండియా ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ హైదరాబాద్ చేరుకున్న తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ని కలిశారు. టీ20 వరల్డ్ కప్ గెలిచినందుకు సిరాజ్ ను సీఎం రేవంత్ రెడ్డి శాలువా కప్పిఅభినందించారు. ఈ సందర్భంగా సిరాజ్ టీమిండియా జెర్సీని సీఎం రేవంత్ రెడ్డికి

## సిఎం రేవంత్‌తో క్రికెటర్ సిరాజ్ భేటీ



బహుకరించారు. ఈ కార్యక్రమంలో క్రికెటర్ అజారుద్దీన్, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. వెస్టిండీస్, అమెరికా వేదికలుగా ఇటీవలే జరిగిన టీ20 వరల్డ్ కప్ ను భారత జట్టు గెలుచుకుంది. భారత జట్టుకు ఎంపికైనా 15 మంది స్క్వాడ్ లో సిరాజ్ ఒక సభ్యుడు. లీగ్ మ్యాచ్ ల వరకు ఆడిన సిరాజ్,.. సూపర్ 8 మ్యాచ్ లకు బెంచ్ కు పరిమితమయ్యాడు. ఆడిన మూడు మ్యాచ్ ల్లో ఒక వికెట్ పడగొట్టాడు. పొదుపుగా బౌలింగ్ చేసి ఆకట్టుకున్నాడు. సిరాజ్ ప్రస్తుతం జింబాబ్వే పర్యటనకు దూరంగా ఉన్నాడు. వరల్డ్ కప్ తర్వాత రెస్ట్ ఇచ్చిన ఆటగాళ్లలో సిరాజ్ ఒకరు. ఆగస్టులో సొంతగడ్డపై శ్రీలంకతో జరిగే మూడు వన్డేల సిరీస్‌కు సిరాజ్ అందుబాటులో ఉండనున్నాడు. అంతకముందు సిరాజ్ భారత ఆటగాళ్లతో పాటు ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన సంగతి తెలిసిందే.

## రూ.5.4లక్షల కోట్లతో రుణ ప్రమాణాళిక




అమరావతి, జూలై 9: 2024-25 సంవత్సరానికి గానూ రూ.5.4లక్షల కోట్లతో రుణ ప్రమాణాళికను ఎస్-ఎల్‌బీసీ విడుదల చేసింది. అందులో రూ.3.75లక్షల కోట్లు ప్రాధాన్య రంగాలకు కేటాయించారు. రూ.1.65లక్షల కోట్లు ఇతర రంగాలకు కేటాయిస్తూ రుణప్రణాళికను రూపొందించారు. వ్యవసాయ రంగానికి రూ. 2.64లక్షల కోట్లు రుణాల ఇవ్వడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఇది గతంలో కంటే 14 శాతం ఎక్కువని అధికారులు తెలిపారు. ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ(ఎస్ఎల్‌బీసీ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలోనే వ్యవసాయ రంగంలో మౌలిక వసతులకు రూ.32,600 కోట్ల రుణాలు కేటాయిస్తున్నట్లు చెప్పారు. అలాగే, డెయిరీ, పౌల్ట్రీ, ఫిషరీస్, సాగులో యాంత్రీకరణ, మౌలిక వసతులకు రుణాల్లో ప్రాధాన్యత ఇస్తామన్నారు.

## 2026 నాటికి భోగాపురం ఎయిర్‌పోర్టు పూర్తి

(మొదటి పేజి (తరువాయి)



నుంచి ఎలాంటి అనుమతులు కావాలన్నా వెంటనే వచ్చేలా చేస్తామన్నారు. ఉత్తరాంధ్రకు విమానాశ్రయ అనుసంధానం చాలా అవసరమన్నారు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టులన్నీ నిర్ణీత సమయంలోగా పూర్తి చేస్తామన్నారు. దేశంలోనే నెంబర్‌వన్ విమానాశ్రయంగా భోగాపురం ఉండాలని కోరామన్నారు. విమానాశ్రయం ప్రణాళికలోనే 2,700 ఎకరాలు ఉంది. 500 ఎకరాలు తగ్గించేందుకు గత ప్రభుత్వం ప్రయత్నించింది. విమానాశ్రయం పనులను గత ప్రభుత్వం ఆలస్యం చేసింది. డిసెంబరు నాటికి టెర్మినల్ భవనం పూర్తి చేస్తాం. 2026 నాటికి భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు పూర్తవుతాయి. చిన్న చిన్న సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరిస్తాం. విమానాశ్రయం పూర్తయితే సుమారు 6లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. దక్షిణ ఒడిశా, ఛత్తీస్‌గఢ్ ప్రాంతాలవారు కూడా ఇక్కడికే వస్తారు విశాఖ విమానాశ్రయం నుంచి ఏటా 28 లక్షల మంది రాకపోకలు సాగిస్తున్నారు. అంతర్జాతీయ టెర్మినల్, రన్‌వే, ఎంఆర్‌వో నిర్మిస్తున్నాం. విమానాశ్రయాన్ని అన్ని వైపులా రహదారులతో అనుసంధానం చేస్తున్నాం. బీచ్ హైవే ప్రతిపాదనలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాం‘ అని మంత్రి వివరించారు. ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు, ఎమ్మెల్యేలు నాగమాధవి, అదితి గజపతిరాజు తదితరులు మంత్రి రామ్మోహన్ నాయుడు వెంట ఉన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు జిల్లా కలెక్టర్ డా. బి ఆర్ అంబేద్కర్ వివరించారు. జిల్లా ఉన్నతాధికారులతోపాటు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు సైతం పాల్గొన్నారు.

## ఆ 14 ఉత్పత్తుల అమ్మకాలు నిలిపివేశాం

### సుప్రీంకు వెల్లడించిన పతంజలి సంస్థ




దిల్లీ: తయారీ లైసెన్స్ రద్దు అయిన 14 రకాల ఉత్పత్తుల విక్రయాలను నిలిపివేశామని పతంజలి ఆయుర్వేద సంస్థ సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది.ఆ ఉత్పత్తులను వెనక్కి తీసుకోవాలని దేశవ్యాప్తంగా ఉన్న తమ ఫ్రాంచైజీ స్టోర్లకు సూచించామని తెలిపింది. అలాగే వాటికి సంబంధించిన ప్రకటనలను ఉపసంహరించుకోవాలని మీడియా సంస్థలకు సమాచారం ఇచ్చినట్లు వెల్లడించింది.తప్పుదోవ పట్టించే ప్రకటనల కేసులో పతంజలి ఆయుర్వేద సంస్థ సుప్రీంకోర్టు విచారణను ఎదుర్కొంటోంది.

దానిలోభాగంగా తప్పుదోవ పట్టించేలా వాణిజ్య ప్రకటనలు ఇచ్చారని నిర్ధరణ అయిన నేపథ్యంలో పతంజలిపై ఉత్తరాఖండ్ ప్రభుత్వం చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. ఈ సంస్థకు చెందిన 14 రకాల ఉత్పత్తులు, అనుబంధ విభాగం దివ్య ఫార్మసీ ఉత్పత్తుల తయారీ లైసెన్సును రద్దు చేసింది. ఈ క్రమంలోనే ఆయుర్వేద సంస్థ నుంచి స్పందన వచ్చింది.

# ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి సహకరించండి...

(మొదటి పేజి (తరువాయి)

అధికారులకు సూచించారు. కాంట్రాక్టు సంస్థతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలన్నారు. హైదరాబాద్ -విజయవాడ జాతీయ రహదారి విస్తరణ పనులు వెంటనే మొదలు పెట్టాలని వారికి సూచించారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. హైదరాబాద్-విజయవాడ మధ్య గ్రీన్ ఫీల్డ్ హైవే మంజూరు కోసం ఆంధ్రప్రదేశ్ చేస్తున్న ప్రయత్నాలను ముఖ్యమంత్రి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణానికి సహకరించాలని ముఖ్యమంత్రి ఎన్.హెచ్.ఏ.ఐ అధికారులను కోరారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన భారత్ మాల పథకంలో ఆర్ఆర్ఆర్ ను చేపట్టాలని ప్రధానమంత్రి మోదీకి ఇటీవల విజ్ఞప్తి చేసిన విషయాన్ని వారికి గుర్తు చేశారు. ఔటర్ రింగ్ రోడ్, రీజనల్ రింగ్ రోడ్ మధ్యలో 12 రేడియల్ రోడ్లు వస్తా యని సీఎం తెలిపారు. వాటి మధ్య పలు క్లస్టర్లు, శాటిలైట్ టౌన్ షిప్ లు ఏర్పా టు చేయనున్నట్లు తెలిపారు. తెలం గాణకు తీర ప్రాంతం లేనం దున డ్రై పోర్ట్ ఏర్పాటు చేయ నున్నామని, ఇందుకోసం బందర్ పోర్టును అనుసంధా నించేలా హై స్పీడ్ ఎక్స్ ప్రెస్ వే నిర్మాణం చేప ట్టా లని అధికారులకు ముఖ్య మంత్రి సూచించారు.

హైదరాబా ద్ -కల్వకుర్తి జాతీయ రహదారి పనులు మొదలు పెట్టాలన్నారు. వ్యూహాత్మకంగా కీలకమైన ఈ రహదారితో తిరుపతికి 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని సీఎం వివరించారు. మహారాష్ట్ర, కర్ణాటక తో పాటు హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్లే వారికి సౌకర్యంగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో రహదారుల నిర్మాణం పైన ప్రతి వారం తనకు నివేదిక ఇవ్వాలని సీఎంవో కార్యదర్శి షానవాజ్



ఖాసీం ను ముఖ్యమంత్రి ఆదేశించారు.

# తెలంగాణ ప్రజలతో గ్యాప్ ఏర్పడింది

న్యూఢిల్లీ,జూలై9 తెలంగాణ ప్రజలతో తమకు గ్యాప్ వచ్చిందని.. తమ వైఖరి మార్చుకోవాల్సి ఉందని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. కవిత బెయిల్ విషయంపై న్యాయనిపుణులతో చర్చించేందుకు ఐదు రోజుల కిందట ఢిల్లీ వచ్చిన హరీష్ రావు, కేటీఆర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఆ తర్వాత కొంత మంది మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణతో పాటు ఏపీ రాజకీయాల గురించి కూడా తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ పరాజ యాలకు ప్రజలతో గ్యాప్ రావడమే కారణమని కేటీఆర్ అంగీకరించారు. ప్రజలది తప్పు అనడమంటే.. తాము తప్పు చేస్తున్నట్లుగా అంగీకరించడమేన న్నారు. హైదారాబాద్ లో అన్ని సీట్లు గెలిచామని గుర్తు చేశారు. అభివృద్ధిని తాము చెప్పుకోల ేకపోయామన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మార్చడం వల్ల ఓడిపోయామని చాలా మంది అంటున్నారని.. కానీ దానికి ఆధారం లేదని కేటీఆర్ అన్నారు. మాకు అహంకారం ఉందని కృత్రిమంగా సృష్టించారని కేటీఆర్ ఆరోపించారు. ఆత్మవిశ్వాసం, అహంకారానికి తేడా తెలియదని.. అభివృద్ధిలో మాతో పోటీ పడలేని వారే అహంకారం అని ప్రచారం చేశారని అన్నారు.

ఏపీ రాజకీయాలపైనా కేటీఆర్ స్పందించారు. ఎన్నికలకు ముందు జగన్ గెలుస్తారని తమకు సమాచారం ఉందని పదే పదే కేటీఆర్, కేసీఆర్ చెప్పేవారు. ఈ అంశంపై మీడియా ప్రతినిధులతో భిన్నంగా స్పందించారు. పేదలకు పెద్ద ఎత్తున పథకాలు ఇచ్చినా జగన్ ఓడిపోవడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. అయినా 40 శాతం ఓట్లు సాధించడం మాములు విషయం కాదని.. పవన్ విడిగా పోటీ చేసి ఉంటే ఫలితాలు మరో విధంగా ఉండేవన్నారు. ప్రతిరోజూ జనంలోకి వెళ్ళే ధర్మవరం కేతిరెడ్డి ఓడిపోవడం కూడా ఆశ్చర్యం కలిగించిందన్నారు. జగన్ ను ఓడించేందుకు షర్మిల ను ఒక వస్తువులా ఉపయోగించారని .. అంతకు మించి షర్మిలకు బలం ఏమీ లేదన్నారు. హరీష్ రావు కూడా మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఫిరాయింపుల వల్ల మాకు లాభం జరగలేదని.. మా పార్టీలు చేరిన వాళ్ళల్లో పది మంది ఓడిపోయారని గుర్తు చేసుకున్నారు. సుప్రీం తీర్పు ప్రకారం మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలనన్నారు.

తెలంగాణలో మళ్ళీ అధికారంలోకి వచ్చేది బి.ఆర్ ఎస్ ప్రభుత్వ మేనన్నారు. ప్రజలు ప్రస్తుతం ప్రభుత్వానికి గత ప్రభుత్వానికి వ్యత్యాసం చూస్తున్నారని.. రేవంత్ రెడ్డికి పాలన పై పట్టు రాలేదు..పాలన వదిలేసి రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు మా చేతుల్లో అన్నార టే అది వారి చేతగాని తనం అన్నట్టేనని స్పష్టం చేశారు.

## రాజ్యాంగ ప్రతిని చూపడం కాదు..

పార్టీ ఫిరాయింపులకు శ్రీకారం చుట్టిందే కాంగ్రెస్ పార్టీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఫిరాయింపుల నిరోధక చట్టం మరింత కఠినతరం చేస్తామన్న కాంగ్రెస్ దాన్ని గాలికి వదిలేసి ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నదని మండిపడ్డారు. ఆయారాం.. గయారాం సంస్కృతికి శ్రీకారం చుట్టింది ఆ పార్టీయేనన్నారు. 2014 కంటే ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పలుమార్లు ఫిరాయింపులను ప్రోత్స హిం చిందని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్ రెండూ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నాయని విమర్శి ంచారు. ఈ వ్యవహారంపై సుప్రీం కోర్టులో కేసు వేస్తామని, స్పీకర్‌ను కలసి ఫిర్యాదు చేస్తామని, రాష్ట్రపతికి కూడా ఫిర్యాదు చేస్తామని అన్నారు. అలాగే ఫిరాయింపుల అంశాన్ని పార్లమెంటులో ప్రస్తావిస్తాం అన్నారు. రాహుల్ గాంధీ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నారు. తెలంగాణ బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఏకంగా కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేయడమంటే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. సీఎం రేవంత్ స్వయంగా ఎమ్మెల్యేల ఇళ్లకు వెళ్లి కండువాలు కప్పుతున్నారు. రాజ్యాంగ రక్షణ చేస్తున్నామని ఒక పక్క కాంగ్రెస్ గొప్పలు చెబుతూ ఫిరాయింపులను ప్రోత్సహిస్తోందని మండిపడ్డారు. ఆయారాం, గయారాం సంస్కృతికి బీజం వేసింది కాంగ్రెస్ పార్టీయే . ఇప్పుడు అది పోచారం దాకా వచ్చిందన్నారు. ఆటోమేటిక్‌గా అనర్హత వేటు వేసేలా పదో షెడ్యూల్‌కు సవరణలు చేస్తామని కాంగ్రెస్ న్యాయ పత్రలో హామీ ఇచ్చి తెలంగాణలో ఫిరాయిం పుల ప్రోత్సహిస్తోంది. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన ఏడాదిలో 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. డిసెంబర్ 9న రుణ మాఫీ చేస్తామని చెప్పారు. ఇప్పటివరకు ఒక్క హామీ కూడా నెరవేరలేదు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను మర్చిపోయి ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలను చేర్చుకుందని కెటిఆర్ విమర్శించారు. గోవా, కర్ణాటకలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీజేపీ కొనుగోలు చేస్తున్నదన్న రాహుల్ గాంధీ.. ఇప్పుడు తెలంగాణాలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను తమ పార్టీలోకి చేర్చుకుంటున్నారు. మణిపూర్‌లో ఎమ్మెల్యే పార్టీ ఫిరాయిస్తే.. ఆ ఎమ్మెల్యేని సుప్రీకోర్టు డిస్‌క్వాలిఫై చేసింది. ఎవరైనా ఎమ్మెల్యే, ఎంపీ పార్టీ ఫిరాయిస్తే వారిని డిస్ క్వాలిఫై అయ్యేలా చట్టం తీసుకురావాలని రాహుల్ చెప్పారు.

## భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతా

మాస్కో,జూలై9 రాబోయే ఐదేళ్ల పదవీకాలంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మారుస్తామని ప్రధాని మోదీ అన్నారు. గత పదేళ్లలో భారత్ ఎంతగానో పురోభివృద్ధి సాధించిందని అనినారు. ఇటీవలే మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశానని, మూడు రెట్ల వేగంతో పని చేయాలని నిర్ణయించుకున్నానని అన్నారు. మంగళవారం రష్యా రాజధాని మాస్కోలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఇక్కడికి తాను ఒక్కడినే రాలేదని, 140 కోట్ల మంది భారతీయుల ప్రేమను వెంట తీసుకొని వచ్చానని వ్యాఖ్యానించారు. పదేళ్లలో జరిగిన అభివృద్ధి జస్ట్ ట్రైలర్ మాత్రమే అన్నారు దేశం మారుతోందని ప్రపంచమంతా గర్విస్తోందన్నారు.విదేశాల్లో ఉంటున్న భారతీయులు దేశాన్ని చూసి గర్విస్తున్నారని చెప్పారు. మహిళలను లక్షాధికారులను చేస్తున్నామన్నారు. భారత్‌లో పేదల కోసం 3 కోట్ల ఇళ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. భారత్ జీ20 సదస్సును సమర్థవంతంగా నిర్వహించిందన్నారు. కోవిడ్ సంక్షోభాన్ని సమర్థవంతంగా ఎదుర్కొన్నామని చెప్పారు. భారత్ ను ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థగా మార్చామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద హెల్త్ ఇన్సురెన్స్ స్కీంను అమలు చేస్తున్నామని తెలిపారు. 2024కు ముందు దేశం నిరాశతో ఉండేది.. ఇపుడు ఆత్మవిశ్వాసంతో నిండి ఉందన్నారు.

## సొంత జిల్లాలో సిఎం రేవంత్ పర్యటన



మహబూబ్‌నగర్,జూలై9 వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మహబూబ్ నగర్ కలెక్టరేట్ ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొక్కలు నాటారు. జిల్లాలో పలు అభివృద్ధి పనులకు సిఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. జిల్లాలో మొత్తం 396.09 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టగా రూ.353.66 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఎంవిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.10 కోట్లతో బాలికల హాస్టల్ నిర్మాణం, దేవరకద్రలో రూ.6.10కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణం, మహబూబ్ నగర్ రూరల్ లో రూ.3.25 కోట్లతో కెజివిబి భవన నిర్మాణం, గండీడ్ లో రూ.6.20 కోట్లతో కెజివిబి భవన నిర్మాణం, పాలమూరు యూనివర్సిటీలో రూ.13.44 కోట్లతో టిపి, అకాడామిక్ బ్లాక్, గ్యాలరీ పనులు, మహబూబ్ నగర్ మున్సిపాలిటీలో రూ.37.87 కోట్లతో సిసి రోడ్లు, స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం, మహబూబ్ నగర్ మున్సిపాలిటీలో రూ.276.80 కోట్లతో ఎస్ టిపి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పాలమూరు యూనివర్సిటీలో రూ. 42.40 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ,

సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, చిన్నారెడ్డి, ఎంపి మల్లు రవి, ఎమ్మెల్యేలు, అధి కారులు పాల్గొన్నారు. అనంతరం మహబూబ్‌నగర్ కలెక్టర్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహిం చారు. 2025 డిసెంబర్‌లోపు కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. యుద్ధప్రాతిప దికన పనులు చేపట్టాలని, క్షేత్రస్థాయిలో పరిశీలించి యాక్షన్ ఎ÷-లాన్ రూపొందించాలని సూచించారు. గ్రీన్ ఛానెల్ ద్వారా నిధుల విడుదలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రతి నెలా ప్రాజెక్టు పనుల్లో పురోగతిపై సమీక్ష నిర్వహించాలని నిర్ణయించారు.

## "నిత్యం కార్మికులతోనే ఉంటా కార్మికుల అన్యాయం జరిగితే సహించేది లేదు"

-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



పటాన్చెరు( జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)
బొల్లారం మున్సిపల్ పరిధిలోని బొల్లారం ఇండస్ట్రీ ఏరియా "ప్రీతం ఆర్ఎంసి రెడ్డి మిక్స్ కంపెనీ" రెడీ మిక్స్ డ్రైవర్ గా మసూర్ అస్లాం డ్రైవర్ గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది...కొన్ని అనివార్య కారణాలవల్ల డ్రైవర్ డ్యూటీ మానేయడం జరిగింది...రెడీమిక్స్ ఓనర్ డ్రైవర్ కి జనవరి, ఫిబ్రవరి రెండు నెలల, వేత్తనం ఇవ్వకుండా దుర్భాషలాడి డ్రైవర్ ని ఏదోరకంగా ఇబ్బంది పెడుతూ పంపించేవాడు, అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవి సింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన రెడీమిక్స్ ఓనర్స్ దగ్గరికి వెళ్లి డ్రైవర్ కు రావలసిన వేత్తనం గురించి మాట్లాడి, డ్రైవర్ కి జనవరి, ఫిబ్రవరి రెండు నెలల వేత్తనం ఇప్పించడం జరిగింది... డ్రైవర్ మసూర్ అస్లాం మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు..

## యస్ రాయవరం మండలం దార్లపూడి సమీపంలో పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాయిల్ ను పరిశీలించిన హెూం మంత్రి అనిత,

అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్టన్,ఎస్పీ మురళికృష్ణ,అధికారులు.



విశాఖపట్నం:- జన వాహిని న్యూస్ ఇంచార్జ్ :- జులై 9 ఈ నెల 11 తేదిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉమ్మిడి విశాఖ జిల్లాలో పర్యటిస్తారు.యస్ రాయవరం మండలం దార్లపూడి సమీపంలో పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాయిల్ ను సీఎం పరిశీలిస్తారు.పోలవరాన్ని పూర్తి చేసి,రైతాంగాన్ని ఆదుకోవాలనేది చంద్రబాబు కళ.అప్పుడు,ఇప్పుడు పోలవరం ప్రాజెక్ట్ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారు.అతి తొందరలో పోలవరం ప్రాజెక్ట్ పూర్తి అవుతుందని ఆశిస్తున్నాం.11 తేది ఉదయం విశాఖ ఎయిర్ పోర్టు నుండి సీఎం హెలిక్యాప్టర్ లో దార్లపూడి చేరుకుంటారు.అనంతరం భోగాపురం ఎయిర్ ఫోర్టు పనులను పరిశీలిస్తారు.భోగాపురం నుండి విశాఖపట్నం చేరుకోని విశాఖలో పలు కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొంటారు.

## నరవలో ఐటిఐ సీట్లు భర్తీకి ఆహ్వానం

- ప్రిన్సిపల్ కె.ఎస్ శ్రీనివాసరావు వెల్లడి

విశాఖపట్నం :- జనవాహిని న్యూస్ ఇంచార్జ్ జూలై 9 ప్రభుత్వ ఐటిఐ,నరవ నందు 2024 2025 (1 సం. ట్రేడ్) 2024 2026 (2 సం.ట్రేడ్స్)కి ఈ ట్రేడ్ లలో ఉన్న సీట్లు భర్తీ చేయుటకు 2వ విడతప్రవేశం కొరకు అభ్యర్థుల నుండి ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఐటిఐ నరవ ప్రిన్సిపాల్ కె. ఎస్ శ్రీనివాసరావు తెలిపారు.ఆసక్తి గలఅభ్యర్థులు %షఒఒ.ఉఱ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% వెబ్సైటు లో 24-07 -2024 లోపు దరఖాస్తు చేసుకోవలెను. ఎలక్ట్రీషియన్ (2 ఇయర్స్ ట్రేడ్ )

1. ఫిట్టర్ (2 ఇయర్స్ ట్రేడ్ )
2. ఎలక్ట్రానిక్ మెకానిక్ (2 ఇయర్స్ ట్రేడ్ )
3. రిఫ్రిగిరేషన్, ఎయిర్ కండిషనర్ (2 ఇయర్స్ ట్రేడ్ )
4. మెకానిక్ డీజిల్ (1 ఇయర్ ట్రేడ్ )రిజి స్టేషన్ స్లిప్ ప్రింట్ తీసుకొని అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో ఈ నెల 25-07-2024 లోపు తప్పనిసరిగా వెరిఫికేషన్ చేయించు కోవాలన్నారు.ఏ ప్రభుత్వ ఐటిఐలో అయినా వెరిఫికేషన్ చేయించుకోవచ్చునన్నారు .దరఖాస్తు చేసి వెరిఫికేషన్ చేయించుకొన్న అభ్యర్థులు ప్రభుత్వ ఐటిఐ,నరవ 28-07 - 2024 ఉదయం

10 గంటలకు కౌన్సిలింగ్ కొరకు హాజరుకావాలన్నారు.కౌన్సిలింగ్ కుహాజరు అయ్యే అభ్యర్థులు దరఖాస్తు ప్రింట్ అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకొని రావాలని ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తెలిపారు .

# ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యవైఖరికి నిరసనగా బిజెపి ఆధ్వర్యంలో రాస్తారోకో

**జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి సూపర్డెండెంట్ మరియు నిర్లక్ష్యపు జిల్లా వైద్య అధికారులను సస్పెండ్ చేయాలని కలెక్టర్ కు వినతి**



పెద్దపల్లి జనవాహిని న్యూస్ (మల్లేష్)జులై10:- పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న అక్రమాలు మరియు సెప్టిక్ ట్యాంక్ లో పడి కరీం నగర్ లో చికిత్స పొందుతున్న బాధిత బాబుకు, వారి కుటుంబానికి తగు న్యాయం చేయాలని బిజెపి ఆధ్వర్యంలో రాస్తారోకో చేయడం జరిగినది అనంతరం కలెక్టర్ వినతి పత్రం సమర్పించడం జరిగింది. బిజెపి నాయకులు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి యందు సెప్టిక్ ట్యాంక్ సంపులో పడి బాలుడు తీవ్ర గాయాలతో కరీంనగర్ ప్రవేటు ఆసుపత్రి యందు చికిత్స పొందుతున్నాడు.

కావున జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి యందు విధులు నిర్వహిస్తున్న ఆసుపత్రి సూపరిం టెండెంట్ పర్యవేక్షణ లోపం వలన, నిర్లక్ష్యంగా వ్యవహ రించడం వలన ఒక నిండు ప్రాణం చికిత్స పొంద వలసిన పరిస్థితి ఏర్పడి నది.ఆసుపత్రిలో అధికా రులు నిత్యం నిర్లక్ష్యంగా వ్యవహిస్తున్న తీరు గతం లో కూడ చాలా సంఘట నలు జరిగినాయి. గత నెల జూన్ లో డెలవరీ సమ యంలో బాబుకు చేయి విరిగినది. అలాగే సర్జరీ చేసినప్పుడు దూది మరిచిపోవడం జరిగినది. వారంరోజుల తరువాత ప్రవేటు ఆసుపత్రిలో స్కాన్ చేయగా దూది వున్నందున మరల సర్జరీ చేయడం జరిగినది. ఆసుపత్రిలో అధికారుల నిర్లక్ష్యం వలన అనేక సంఘటనలు జరుగుతున్నాయి. అలాగే ఉన్నత స్థాయిలో ఉన్న కొంతమంది డాక్టర్లు వారి స్వార్ధ స్వలాభం కోసం వారు సొంతంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులకు పేషంట్లను పంపించడం జరుగు తున్నది

కావున తమరు జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి యందు జరిగిన సంఘటనలపై విచారణ చేసి,సంబంధింత ఆసుపత్రి సూపరిండెంట్, జిల్లా వైద్యా అధికారుల పై చర్యలు తీసుకొవాలని ప్రభుత్వ ఆసుపత్రి సమీపం లో గల రాజీవ్ రహదారిపై రాస్తా రోకో చేయడం జరిగి నది అనంతరం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్య అధి కారులపై, సమస్యలకు కారణ మవుతున్న సూపర్నెంట్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య వర్గ సభ్యులు శిలారపు పర్వతాలు అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ బీజేపీసీనియర్ నాయ కులు తంగెడ రాజేశ్వర రావు పొల్సాని సంపత్ రావు,మేకల శ్రీనివాస్, ఒల్లే తిరుపతి,ఎర్రోళ్లశ్రీకాంత్,, వేల్పుల రమేష్,పడాల శ్రీనివాస్,గుడ్ల సతీష్, పెంజర్ల రాకేష్,కుక్క వంశీ, గాదరి సతీష్,పిట్టావినయ్, కందుల సదయ్య, కందుల రాజేందర్,పాల్గొన్నారు

# ఘనంగా ఏబీవీపీ ఆవిర్భవ దినోత్సవం



తాండూర్ జానవాహిణి న్యూస్ ప్రతినిధి :- మంగళవారం నాడు ఎబివిపి 76వ ఆవిర్భావం (జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని) పురస్కరించుకుని వ్యాసరచన పోటీల బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం స్థానిక పీపుల్స్ డిగ్రీ కళాశాలలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి వచ్చిన ముఖ్య వక్త శ్రీమతి సక్కుబాయి దుర్గావాయిని రాష్ట్ర కన్వీనర్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎబివిపి ఢిల్లీ యూనివర్సిటీ లో 5 గురు సభ్యులు తో 1949 జూలై 09 ప్రారంభమై నేడు 76వ వసంతం జరుపుకుంటుంది.ఎబివిపిజ్ఞానం, శీలం, ఏకత అనే నినాదం తో ప్రపంచం లోనే అతిపెద్ద విద్యార్థి ఆర్గనైజేషన్ గా కొనసాగుతుంది

అని,నేటి యువతలో దేశభక్తిని చైతన్యాన్ని రగిలించి జాతి పునర్నిర్మాణంలో విద్యార్థులు కదిలేల ఏబీవీపీ ఆవిర్భవించడం జరిగి ంది అని,ఏబీవీపీ అనేది విద్యార్థులలో జాతీయ భావాన్ని నింపుతుంది.జాతీయ భవనను, దేశభక్తి భావాన్ని నిర్మాణం చేసేలా, ఝాన్సీ లక్ష్మీబాయి ని ఆదర్శంగా తీసుకోవాలని నేటి యువతకు సూచిం చారు.చక్కటి వ్యక్తిత్వ నిర్మాణం సమర్థవంతమైన మూర్తిమత్వం ను నిర్మింప చేసేలా నేటి యువతను ఏబీవీపీ తయారుచేస్తుంది అని తెలిపా రు.తధా నంతరం విజేతలుగా నిలిచిన పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులకు , వివిధ కళాశాల విద్యార్థులకు, ప్రథమ ద్వితీయ తృతీయ బహుమ తులను ప్రధానం చేయడం జరి గింది.ఈ కార్యక్రమంలో పీపుల్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చంద్రకళ, అకాడమిక్ డైరెక్టర్ సత్యానంద్ కుమార్,

ఏబీవీపీ పట్టణ అధ్యక్షులు నర్సింలు,నగర కార్యదర్శి అజయ్, మరియు ఏబీవీపీ నాయకులు వినోద్ కుమార్,

పవన్ కుమార్, కార్తీక్, అన్వేష్, భవాని ప్రసాద్, అనిల్ లింగేష్,వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు మరియు వివిధ కళాశాల ల అధ్యాపకులు పాల్గొన్నారు.



# బ్రాహ్మణుల ను కించపరిస్తే కఠిన చర్యలు తప్పవు : విశాఖ సీపీ

బ్రాహ్మణ సంఘాల ఫిర్యాదు పై స్పందించిన సీపీ



విశాఖ పట్నం :- జనవాహిని న్యూస్ ఇంచార్జ్ :- జులై 9సమాజం లో అందరూ బాగుండాలి అని కోరుకునే బ్రాహ్మణ సమాజాన్ని కించ పరిచే వారిపై చర్యలు తీసుకుంటామని విశాఖ పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బగ్చి తెలియ చేశారు. మంగళ వారం విశాఖ లోని బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు ఆయన్ను కలిసి సోషల్ మీడియా వేదిక గా పైలా దాస్ అనే వ్యక్తి బ్రాహ్మణులను కించపరుస్తూ పెడుతున్న పోస్ట్ ల పై ఫిర్యాదు చేశారు. ఇతను గత కొన్ని నెలలుగా బ్రాహ్మణులను కించపరుస్తూ పోస్ట్ లు పెట్టడం, వీడియో లు పెట్టీ అర్చక, పురోహిత, బ్రాహ్మణుల పరువూ తీస్తున్నాడని ఆవేదన చెందారు. ఆయన సానుకూలంగా స్పందించారు. మీకు అండదండగా ఉంటామని, సదరు వ్యక్తిని విచారించి, తగు చర్యలు తీసుకుంటామన్నారు. అతనికి మానసిక పరీక్షలు నిర్వహించి, సోషల్ మీడియాలో ఎకౌంట్లు పై పరిశీలన చేస్తామన్నారు.అతన్ని మందలించి అవసరమైతే స్టేషన్లో కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. బ్రాహ్మణులకు క్షమాపణ చెప్పిస్తామని తెలియచేశారు.

సీపీ నీ కలిసిన బ్రాహ్మణ సంఘాల్లో విశాఖ కేంద్ర బ్రాహ్మణ అర్చక పురోహిత సేవా సమైక్య సంఘం, ప్రైవేట్ అర్చక పురోహిత సంఘం, బాలభాను అర్చక పురోహిత సంఘం, మధురవాడ బ్రాహ్మణ సంఘం, పరశురామ బ్రాహ్మణ సంఘం, గురజాడ బ్రాహ్మణ సంఘం విజయనగరం, గాజువాక గాయత్రి బ్రాహ్మణ సంఘం, విశాఖ జిల్లా అఖిల భారతీయ బ్రాహ్మణ మహా సంఘం, ఉత్తరాంధ్ర పురోహిత మిత్ర, అర్చక గ్రంథ నిధి సభ్యులు పాల్గొన్నారు.

అంతకు ముందు పోలీస్ కమిషనర్ ను బ్రాహ్మణ సంఘాల సభ్యులు ఆశీర్వాదం చేశారు .

# ఓ.సి-2 లో కార్డియాక్ స్క్రీనింగ్ క్యాంపు ను ప్రారంభించిన ఆర్.జి-3 ఏరియా జీ.ఎం. శ్రీ ఎన్.సుధాకర రావు



పెద్దపల్లి:రామగిరిబీ(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)సింగరేణి ఆర్.జి-3 ఏరియాలోని ఓ.సి-2 ఉపరితల గని ఒప్పంద ఉద్యోగులకు గుండె పని తీరు మరియు సంబంధిత వ్యాధుల నిర్ధారణకు రామగుండం రీజినల్ సింగరేణి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన "కార్డియాక్ స్క్రీనింగ్ క్యాంపు" ను మంగళ వారం ఆర్.జి-3 ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ ఎన్.సుధాకర రావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ లో పనిచేసే ఒప్పంద కార్మికులకు వైద్య పరీక్షలను నిర్వహించేందుకు యాజమాన్యం తాజాగా నిర్ణయం తీసుకొందని, దీర్ఘకాలిక, ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యం లో ముందస్తు జాగ్రత్తగా కార్మికులకు వైద్య పరీక్షలు చేసేందుకు ఏర్పాట్లు చేసిందనీ, ఆరోగ్య సంరక్షణపై అవగాహణ కల్పించే దిశగా ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందనీ, ఇందులో భాగంగా అన్ని గనులలో ఆరోగ్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని, వయసుతో సంబంధం లేకుండా చాలా మంది గుండెపోటుతో మరణిస్తున్నారని, మారుతున్న జీవన శైలి, ఆహార అలవాట్లు దీనికి ప్రధాన కారణమని ఆయన అన్నారు. ఇటువంటి స్క్రీనింగ్ క్యాంపుల ద్వారా పరీక్షలు చేయించుకోవడం వల్ల ఏవైనా గుండె సంబంధిత సమస్యలు ఉంటే ముందుగానే గుర్తించి ప్రాణహాని నుండి బయట పడవచ్చని అన్నారు. ఈ అవకాశాన్ని అందరు ఒప్పంద ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల ఆరోగ్య పరి రక్షణ కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపడుతుందని, ఈ స్కీనింగ్ క్యాంప్ 3 రోజుల పాటు కొనసాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎస్వోటూ జీ.ఎం జి.రఘుపతి, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఎం.రామచంద్రరెడ్డి, ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు సి .హెచ్.వెంకట రమణ, ప్రాజెక్ట్ అధికారి కే.రాజేందర్, ప్రాజెక్ట్ ఇంజినీర్ ఎం.నాగ రాజు,పర్సనల్ మేనేజర్ కే. మారుతి ,మేనేజర్ కె.వి. రామారావు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పద్మ తో పాటు ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# అర్ధ రాత్రి నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్., అకస్మాత్తుగా తనిఖీ



విశాఖపట్నం:- జనవాహిని న్యూస్ ఇంచార్జ్:- జూలై 9 .నగరంలో విస్తృతంగా పర్యటించి, పలు నేరాలను గుర్తించడం జరిగింది. గత అర్ధ రాత్రి రెండు గంటల పాటుగా నగరంలో నెలకొన్న వాస్తవికత పరిస్థితు లను పరిశీలించి, తగు చర్యలు తీసుకోవాలనే సదు ద్దేశం తో స్వయంగా సిపి చేపట్టిన ఈ పర్యటనలో బహిరంగ మద్యపానం చేస్తున్న వారిని పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగినది, అదేవిధముగా డ్రింక్ అండ్ డ్రైవ్ చేస్తున్న ఒకరిని పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగినది, వ్యభిచారం కై ఉన్న బాధిత ట్రాన్స్ జెండర్ ను అదుపులోనికి తీసుకోవడం జరిగినది, ఓవర్ లోడ్ తో ప్రయాణం చేస్తున్న ప్రయాణికుల ఆటో ను పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగినది , సిపి ఇచ్చిన సమాచారంతో నెంబరు ప్లేట్ లేకుండా తిరుగుతున్న కొన్ని ద్విచక్ర వాహనాలను పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగినది, ఒక చోట ప్రజలు దొంగను పట్టుకొని నిర్బం ధిచారని సిపి ఇచ్చిన 7995095 ౦799నంబరుకు వచ్చిన సమాచారం మేరకు సిపి డిసిపి (క్రైమ్స్) తో మాట్లాడి అక్కడకు పోలీసులను తక్షణం పంపి సదరు దొంగను అరెస్టు చేయడం జరిగినది. సందర్శనలో చివరగా మహారాణి పోపేట పోలీసు స్టేషన్ కు వెళ్లిన సిపి అక్కడ సిబ్బంది విధులు నిర్వహిస్తున్న తీరును స్వయముగా పరిశీలించి, స్టేషన్ జనరల్ డైరీ లో తన విజిటింగ్ హవర్స్ ను వ్రాయడం జరిగినది.

ఈ సందర్భముగా సిపి మాట్లాడుతూ విశాఖ నగర పోలీసు కమిషనరేట్ పరిధిలో గల ప్రజలు అందరూ 7995095799 నంబరును సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నానని,ఎవరైనా పోలీసులు పట్టించుకోవడం లేదన్నా, లంచం అడిగినా లేదా తీసుకున్నా యెటువంటి సమస్యలు ఉన్నా పై నంబరు ద్వారా స్వయంగా నాకు తెలియజేయండి, సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుంది

# 48వ వార్డులో అభివృద్ధి పనులు పట్ల గ్రామస్తులతో కలిసి పర్యటన చేసిన గంకల కవిత అప్పారావు

- ఇందిరా నగర్ -5 లో సామాజిక భవనం నిర్మాణ పనులు వేగవంతం చేయాలనీ అధికారులను కోరిన గంకల
- ఇందిరా నగర్ -3లో కాలువలు,మెట్లు,నూతన రోడ్లు నిర్మాణం నాణ్యత పనులను పరిశీలన
- ఇందిరా నగర్ -3లో చేపట్టాల్సిన పనులను కొలతలు కొలిచి విష్ణు కుమార్ రాజు దృష్టికి తీసుకెళ్లి పనులు చేపడతామని హామీ ఇచ్చిన గంకల



విశాఖపట్నం :- జనవాహిని న్యూస్ ఇంచార్జ్ :- జులై 9..ప్రజలతో మమేకమవుతూ అభివృద్ధి పనుల పట్ల గంకల ప్రత్యేక ఫోకస్ఉత్తర నియోజకవర్గం 48వ వార్డు పరిధిలో గల ఇందిరా నగర్ -5,ఇందిరా నగర్-3 ప్రాంతంలో 48వ వార్డ్ కార్పొరేటర్,భారతీయ జనతా పార్టీ జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు అలుపెరుగని పోరాటం చేస్తూ ప్రజా సమస్యల పట్ల పరిష్కారం చూపుతూ సోమవారం నాడు గ్రామస్తులతో కలిసి పర్యటన చేసి ఇందిరా నగర్ -5 లో సామాజిక భవనం నిర్మాణ పనులు వేగవంతం చేయాలనీ, ఇందిరా నగర్ -3లో కాలువలు,మెట్లు,నూతన రోడ్లు నిర్మాణం నాణ్యత పనులను పరిశీలన చేసారు.ఇందులో భాగంగా ఇందిరా నగర్ -3లో చేపట్టాల్సిన పనులను కొలతలు కొలిచి ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులు విష్ణు కుమార్ రాజు దృష్టికి తీసుకెళ్లి పనులు చేపడతామని హామీ ఇచ్చారు.గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో వచ్చిన పిర్యాదు మేరకు సోమవారం నాడు ఉదయం నుంచి నేరుగా విరామం లేకుండా పర్యవేక్షణ చేసారు.ఈ సందర్బంగా వార్డులో జరుగతున్న అభివృద్ధి నిర్మాణ పనులుపై గ్రామస్థ లకు ఆటంకం కలుగుతుందని ప్రజల పిర్యాదు మేరకు గంకల కవిత అప్పారావు నేరుగా సమీక్షా చేసి అధికారులతో కలిసి పనులు పరిశీలించి నాణ్యతను పరిశీలించి ఎటువంటి అంతరాయం లేకుండా పనులు జరపాల ని కోరారు.ఇందులో భాగంగా వార్డులో పర్యటన చేసి ప్రజలు నుంచి పిర్యాదులు స్వీకరించారు.ఈ సందర్బంగా గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ వార్డులో ప్రజలు పిర్యాదు మేరకు అభివృద్ధి పనులు చేయడం జరిగిందని,గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో వార్డులో గల ఇందిరా నగర్ -5 లో సామాజిక భవనం నిర్మాణ పనులు వేగవంతం చేయాలనీ వచ్చిన పిర్యాదు మేరకు నిర్మాణ ప్రదేశం పరిశీలన చేసి అక్కడ ఉన్న ఇబ్బందులను తొలగించి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులను కోరడమైనదని,ఇందిరా నగర్ -3లో నూతన కాలువలు,మెట్లు,నూతన రోడ్లు నిర్మాణం నాణ్యత పనులను పరిశీలన చేసి నిర్మాణ పనులు వేగవంతం చేయాలనీ అధికారులను కోరినట్లు తెలిపారు.సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,డెంగ్యూ,మలేరియా వంటి సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.

గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమం ద్వారా ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులకు తెలపడం జరిగిందని మరియు కొన్ని నేరుగా సమీక్షించి సమస్య నెరవేర్చడం జరిగిందని అన్నారు.వార్డ్ ప్రజలకు ఎటువంటి సమస్య ఏర్పడిన తక్షణమే తనను సంప్రదించాలని అన్నారు. వార్డ్ ప్రజలు పిర్యాదు పట్ల తక్షణమే చర్యలు చేపట్టి నిరంతరం శ్రమిస్తున్న వార్డ్ కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు కృషి పట్ల గ్రామస్తులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇందిరా నగర్ ప్రజలు పాల్గొన్నారు.

# న్యాయం కోసం పోలీస్ స్టేషన్ ఎదురుగా మహిళ బైఠాయింపు



పెద్దపల్లి: రామగిరిబీ(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్) న్యాయం కోసం రెండు నెలలు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్న పట్టించువడం కోవడం లేదని బేగంపేట గ్రామానికి చెందిన ఓ మహిళ రామగిరి పోలీస్ స్టేషన్ ముందు నిరసన వ్యక్తం చేసింది. కేసుకు రాజు పడాలని లేదంటే చంపి శివం కూడా దొరకకుండా చేస్తామని నిందితుని చెల్లెలు లాయర్ శ్రావణి తమ్ముడు శ్రీనివాసులు బెదిరిస్తున్నారని ఆరోపిస్తూ స్టేషన్ ముందు బైటాయింపు చేయడం జరిగినది.. అయినను పోలీసులు పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నది.

# ఎఐటియుసి ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు




పెద్దపల్లి: రామగిరి (జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్) ..సింగరేణి బొగ్గు గనుల ను వేలం వేయడాన్ని సింగరేణివ్యాప్తంగా అన్ని జిఎమ్ ఆఫీసుల ముందు ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేయడం జరుగుతుంది అందులో భాగంగా రెండవ రోజు ఆర్జీ 3 ఏపీఏ శిబిరాన్ని ఏఐటియుసి అధ్యక్షులు కామ్రేడ్ సీతారామయ్య గారు శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వైవి రావు సెంట్రల్ సెక్రెటరీ జూపాక రామచందర్ బ్రాంచ్ సెక్రటరీ ఎంఆర్సి రెడ్డి వైస్ ప్రెసిడెంట్ కందికట్ల సమ్మయ్య గారు ఫిట్ సెక్రటరీలు డిటి రావు గంగాధర్ ఎన్ వెంకట్ స్వామి బ్రాంచ్ నాయకులు ఫిట్ కమిటీ నాయకులు మైన్స్ కమిటీ మెంబర్స్ సేఫ్టీ కమిటీ మెంబర్స్ ఫిట్ కమిటీ మెంబర్స్ మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో ఈ శిబిరంలో పాల్గొని విజయవంతం చేసినార

# శివానగర్ గ్రామంలో కృతజ్ఞత సభ సమావేశం





పటాన్చెరు (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్) జిన్నారం మండల పరిధిలోని శివనగర్ గ్రామంలో బత్తుల సంతోష మహేష్ ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్. మాజీ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి మాజీ.వైస్ ఎంపీపీ గంగు రమేష్ , మాజీ ఎంపీటీసీ జానా బాయ్ కూరబోయిన నరేష్.. కొడకంచి మాజీ ఉపసర్పంచ్ అభిలాష్. శివనగర్ మాజీ ఉపసర్పంచ్ ఫహీమ్, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు వార్డ్ నెంబర్లు సర్పంచులు పాల్గొన్నారు కరెంట్ డిపార్ట్మెంట్. గ్రామపంచాయతీ వీఆర్వోలు.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడువిర్నాల సత్యనారాయణ, కుంచాల వీరేష్, కుంచాల రమేష్, తీర్థలా కృష్ణ సోషల్ మీడియా అధ్యక్షులు విష్ణుమూర్తి,అంగన్వాడి హాస్పిటల్ కు సంబంధించిన సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ ఎంపీటీసీ సంతోష మాట్లాడుతూ ఊర్లో రోడ్డు బస్సు సౌకర్యం కల్పించిన మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఊర్లో సెల్ టవర్ వేయించాలని కాంగ్రెస్ నాయకులకు తెలిపారు శ్రీకాంత్ రెడ్డి తన వంతు సహాయం చేస్తానని తెలిపారు రవీందర్ గౌడ్ కాంగ్రెస్ గవర్నమెంట్ లో. రోడ్లు గ్రామాల డెవలప్మెంట్ బస్సు సౌకర్యమే కాకుండా ఏ అవసరం ఉన్నా గవర్నమెంట్ ఫండ్ వచ్చిన వెంటనే మొదట సహాయం శివానగర్ గ్రామానికి చేస్తానని హామీ ఇచ్చారు కావున శివానగర్ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు ఐదు సంవత్సరాలు గ్రామాల అభివృద్ధికి సహకరించి వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని బత్తుల సంతోష మహేష్ అన్నారు